

బైకులాలో ఫ్లై ఓవర్ క్రిందగా లాడ్జిముందు నుల్చున్నాను.

రాధతో దాదర్‌లో ఓఅరగంట గడిపేసి ఆపైన చెంబూర్‌లో కృష్ణవేణితో రెండుగంటలు కాలక్షేపం చేయాలి... వస్తానంటే కృష్ణవేణిని తీసుకుకొని జువచాకెళ్ళితే చాలని టైంకోసరం ఆరాట నడవలసి వస్తుంది!

నాలుగు గంటలకు అనుకోని నీరసం నన్ను ఆవరించేసింది. రెండు రోజులయినా వుంటాను అనుకుంటూ బొంబాయిలో కాలుపెట్టిన నాకు మాహెడ్డాఫీసుకు వెళ్ళిన గంటలోనే హైదాబాదునుంచి ఫోను... తెల్లారెటప్పటికి మళ్ళీ హైద్రాబాద్‌లో వుండాలంటూ – అదో చికాకు!

హైద్రాబాద్‌లో నిన్న సాయంత్రం వీడియోకోచ్ ఎక్కిన నేను ఎనిమిది గంటలకు సరిగ్గా బొంబాయిలో దిగాను. బైకులాలో నేను ఎప్పుడూ దిగే లాడ్జికెళ్ళి పెట్టెపడేసి స్నానం చేసి ఆఫీసుకు వెళితే– జరిగిందది!

ఫ్లై ఓవర్ క్రిందగా నడుస్తూ చివరిదాకావచ్చి ఆగివున్న టాక్సీలో ఎక్కి 'దాదర్' అన్నాను. బొంబాయిలో నాకు నచ్చేది అదే... హైద్రాబాద్‌లో ఆటోవాళ్ళలాగా మనం అడిగినవైపుకు వాళ్ళు రాముఅనిగాని–మీటర్‌మీద ఎక్‌స్ట్రా అనిగాని అడగటం నాఈ రెండు మూడు ట్రిప్పుల్లో నేనెన్నడూ చూడలేదు... ఐ లైకిట్...

రాధ నాకోసం కళ్ళల్లో వత్తులు వేసుకు కూర్చొని వుంటుంది– పూర్‌లేడీ!



# పి.యస్. నారాయణ కథ



ఆఫీసుకు వెళుతూనే రాధ ఆఫీసుకు ఫోను చేయగా ఎగిరిగంతేసింది. "ఈరోజు శెలవు పెట్టేసి నీదగ్గరకు వచ్చేస్తున్నాను... మీ వొర్లీ ఆఫీసుముందు మెట్లమీద నిలబడి వచ్చేపోయే అమ్మాయిల్ని చూస్తూనిలబడు!" అన్నది నవ్వుతూ.

"వాళ్ళను చూడడం దేనికి" అన్నాను కాస్త కవ్విస్తున్నట్లుగా.

"అబ్బ...ప్రశ్నలతో చంపక... నీకంఠం వింటుంటే నాకిక్కడ కూర్చో బుద్ధికావటంలేదు... ఫోను పెట్టేస్తున్నా!"

"చూడు బేబీ! పరుగెత్తి పాలు త్రాగేదానికంటే నిలబడి నీళ్ళు త్రాగమన్నారు... అంత తొందర పనికిరాదు.. ఆఫీసులో నాపని పూర్తి కానీయ్... బైదిబై అమ్మా నాన్నా ఎలాసానా?"

"చాలా చాలా..."

"యింటి దగ్గరకు అయిదుగంటికల్లా వచ్చేస్తాను... మామూలుగా ఉద్యోగం చేసుకొని సరాసరి యింటికివెళ్ళు...నేను వస్తాను!"

"తమరి ఆర్డరయింతరువాత చేసేదేమున్నది...ఓకే అలాగే!" చాలా నీరసంగా అన్నది. "డోన్ట్ డిజపాయింట్ మీ!"

"మాటిస్తే మాటే!"

"థాంక్యూ!"

పెద్దగా నవ్వేసింది. కృష్ణవేణి గలగలా పారే కృష్ణానదిలా నవ్వేస్తున్నది ఫోనులో.. కృష్ణవేణి ఎదురుగ్గా కూర్చుంటే రోజులు గంటల్లా, గంటలు నిముషాలల్లా గడిచిపోతుంటాయి.. కృష్ణమీద బోటు షికారు అఖ్ఖర్లేదు-ఆమె మాటల మీదే ఆకాశంలో అలా అలా తేలిపోతుండవచ్చు..

ఎ ఛామింగ్ లేడీ...

* * *

దాదర్‌లో రాధ ఇంటిముందు టాక్సీ ఆగడమేమిటి అయిదో అంతస్థునుండి అమాంతం రాధ మెట్లమీదకి దూకేయడమేమిటి ఒకేసారి జరిగినయి.

# కాలేమంచు

ఫోన్ కట్‌చేసేంతరువాత 'పిచ్చిపిల్ల' అన్నమాట నానోటినుంచి అప్రయత్నంగా వెలువడింది. కృష్ణవేణికి రింగ్ చేశాను.

"యస్"

"నేనేయ్ భగవాన్లూ!...శివశంకర మూర్తిని!"

"ఓ మైగాడ్ ... ఎప్పుడురాక ... ఎల్లారు కుశలమేనా?"

"ఇంకా అరవం నేర్చుకోవడం ఆపలేదా?"

"అబ్బే .. అది వదిలేసి మరాఠీ నేర్చుకుంటున్నాను గదా!"

"నాతో తెలుగు మాట్లాడకను అంటే నేసాయంత్రం ఆరు గంటలకు మీయింటికి వస్తాను!"

"ఒక్క నిముషం ఆగమ్మా.. ఆరు ... ఆరుకదా ... ఓకే వచ్చేయాలి ... ఆలశ్యమయితే ఊరుకుండేది లేదు!"

" ఏం చేస్తావేం?"

"ఏం చేస్తానో తెలియదా?"

"అరవం లోకి వెళ్ళిపోతునావ్!"

"అదేనయ్యా పంతులూ! చెప్పింది విని బుద్ధిమంతుడిలా ఆరుగంటలకల్లా మాయింట్లో ఉండాలి!"

"ఉండకపోతే సంగతే నేనడిగేది!" మొండిగా అన్నాను.

"చెవులు పట్టుకు గుంజీలు తీయిస్తాను.. తెలిసిందా!"

ఓకే మేడమ్...ఆలస్యంగానే వస్తాను.

"యూసిల్లీ..."

"థ్యాంక్యూ!

"నాపేరు శివశంకరమూర్తి.. మాటంటే మాటే!

మేడమెట్లదగ్గరే నిలేసి నా చేయిపట్టుకొని నా కళ్ళలోకిచూస్తూ అక్కడే నిలబడిపోయింది.

"పాడుపిల్లా... మెట్లమీదేనిలిపేయటం ఏం మర్యాద!" అన్నాను.

రాధ పొట్టిగా వుంటుంది. నల్లగావుంటుంది. అయితే కాని ఆపెద్ద కళ్ళు అయస్కాంతాల్లా అందరినీ ఆకర్షించేస్తుంటాయి.... అంతేకాదు-దేవుడు ఆమె హృదయాన్ని తయారు చేసిం తరువాత దాని చుట్టూ వెన్నరాని మరో శరీరంలో అమర్చేశాడు. బైదిబై బుర్రకు గూడా మరీ పదును పెట్టేశాడు.

నేనుంటే సరి – అన్నం నీళ్ళు అన్నీ మరిచిపోతుంది!

"నమస్తే ఆంటీ!"

"రావయ్యా మూర్తీ! రాధ చెప్పింది...అవునూ...హొటల్లో దిగటమేమిటి...సరాసరి యింటికి రావద్దా!"

బుర్రగోక్కున్నాను: "లేదు ఆంటీ .. ఆఫీసు పనిమీద వచ్చాను... ఎక్కడెక్కడ తిరగాల్సి వస్తుందో నాకే తెలియదు..రావటానికి ఒకటైం గూడా వుండదు...నాకంటే మీకే ఎక్కువ

ఇబ్బంది అవుతుందని... అవునూ - ఆంకుల్ ఇంకా రాలేదా?"

రాధ నన్ను తనగదిలోకి లాక్కెళ్ళి, కుర్చీలో కూలేసి, "జస్ట్ ఎ మినిట్!" అంటూ కిచెన్‌లోకి వెళ్ళి ఓ ప్లేటు వడా స్వీట్సు పెట్టుకొని వచ్చింది.

"అమ్మమ్మ...నీళ్ళమార్పుతో పాటు తాడి మార్పు గూడా జరిగిందీ అంటే ఇకనాపని గోవిందా...ప్లీజ్ నన్ను వదిలేయ్ ఇవాళ్టికి!"

"ప్లీజ్...అదిగాదు...ఇన్ని నెలల తరువాత బేబీని చూడటానికి వచ్చి...బేబీ చెప్పినట్లు వినకపోతే బేబీకి కోపం వస్తుందని తెలియదా...మరో సంగతి చెప్పమంటావా?"

"చెప్పు...." మురిపెంగా చూస్తూ అన్నాను.

"మధ్యాహ్నం రెండు గంటలకే ఇంటికి వచ్చేశాను!"

"ఎందుకనే...."

"కరెక్టుగా ఇంటికి రావాలి అంటే చర్చిగేటుకు వెళ్ళి మళ్ళీ అదే రైల్లో తిరిగి రావాల్సి వస్తుంది!"

"ఎందుకనే!"

"నీ ఆలోచనలతో సాయంత్రం అయిదుగంటలప్పుడు ఎలక్ట్రిక్ ట్రెయిన్ ఎక్కి సరాసరి వచ్చే గ్రామనుకుంటే ... మెట్లమీద కాలు పెట్టిపెట్టకముందే కదిలే ఆ రైలు లోపలకు వెళతానే వెనక్కు వస్తానే!"

"ఐసీ!" కళ్ళుతోనే నవ్వుతున్నాను.

"ఇప్పుడు మనప్రోగ్రాం ఏమిటి?" అన్నది నావంకే చూస్తూ.


మళ్ళా బుర్ర గోక్కోకతప్పలేదు.

కృష్ణవేణికి యిచ్చిన టైం గుర్తుకు వచ్చింది. గడియారం చూచుకున్నాను. అయిదుగంటల ఇరవై నిముషాలు...మహా అయితే ఇంకో ఇరవై నిముషాలు వుండవచ్చు ఇక్కడ!

"బేబీ!"

"చెప్పు మై బోయ్!"

"ఇంకో పావుగంటలో నేను టాక్సీలో గనుక కూర్చోకపోతే కృష్ణవేణి నన్ను ఏ నల్లరాయో అయిపొమ్మనమని శపిస్తుంది... గనుక..."




రాధ నీరసంగా నావంక చూస్తూ నిలబడి పోయింది నెత్తిన చేతులు పెట్టుకుంటూ.

"మరోమాట... రాత్రి హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ గనుక నేను ఎక్కకపోతే రేపొద్దునే మేనేజరు నాచేతిలో ఒకాగితం పెట్టి 'చిట్టితండ్రీ మరో ఉద్యోగం ఎతుక్కో' అంటాడు!"

ఆమె కళ్ళు ఎర్రబడుతున్నయనేది నగ్నసత్యం!

"కోప్పడకు తల్లీ! ఈసారి మామేనేజర్‌కి చెప్పి బొంబాయిలో ఓ పదిరోజులు వుండేలా ఏర్పాటు చేసుకుంటాను..అపైన దాదర్‌లోనే రైలుదిగి సరాసరి మీయింటికే వస్తాను...నీచేతా శెలవు పెట్టించి నీకళ్ళముందే కూర్చుంటాను- కనుక ఆలోగా నువ్వు లీవంతా ఖర్చు పెట్టుకోకుండా నాకోసమే రిజర్వు చేసుకొని ... ఏదీ నవ్వు ... ఆకళ్ళల్లో ఎరుపురంగుచూస్తుంటే నాకు కాఫీ గూడా ఇచ్చేలా లేవు .. కనుక బేబీ హరియప్ .. గెట్ మీ వన్ కప్ ఆఫ్ స్వీట్ కాఫీ విత్ యువర్ స్వీట్ హ్యాండ్స్!"

మనస్సు ఆరుర్దా పడుతోంది. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా కృష్ణవేణి దగ్గరకు వెళ్ళాలి. టైం చూచుకున్నాను. ఆరుకు ఇంకా ఇరవై నిముషాలున్నది.

కాఫీ త్రాగుతూను 'బైబై' చెప్పి - ఈసారి ట్రిప్పంతా తన సాన్నిధ్యంలోనేనని చేతిలో చేయివేసి మరోసారిచెప్పి బయటకు వచ్చి టాక్సీ ఎక్కాను.

ఇక్కడనుంచి చెంబూరకు ఎట్లా లేదన్నా పాతిక రూపాయలవుతుంది టాక్సీ ... కాని కాలం అనే పరుగులో ఖర్చు ఎంతయిన దాని విలువ దానికున్నది!


రాధకు బాగా కోపమొచ్చిందని ఆపిల్ల ముఖమే చెబుతున్నది. రాధ నన్ను ప్రేమిస్తున్నదా? - గూడలెగరేసుకోవటమే సమాధానం. ప్రేమవేరు...అభిమానం వేరు... నేను అంతమంచి రాధను అభిమానించకపోతే అది నాతప్పే అవుతుంది!

—ఎవరికైనా సరే ఈప్రపంచంలో రాధలాంటి వ్యక్తిత్వం వున్న మనుష్యులు చాలా అరుదుగా తటస్థపడుతుంటారు.

* * *

"కృష్ణ!"

నదీ తరంగాల్లా ఎగురుతున్న జుట్టుతో బాల్కనీలోనే నిల్చొని - నాకోసమే అన్నట్లుగా గేటువంకే చూస్తున్న ఆమె అందాలదీవిలో



నిలకడ

ఇద్దరు ఆడవాళ్ళు మాట్లాడుకుంటు న్నారు.

మొదటి మహిళ- "వదినా! ఈ విషయం తెలుసా? మా ఎదురింటి ఉమ భర్త జైలు నుండి విడుదలై వచ్చాడట!

రెండవ మహిళ- అలాగా! ఆయనెక్కడు ఎక్కడా నాలుగు రోజులు నిలకడగా ఉండడుగదమ్మా"

'ఐవి'



అపరంజి బొమ్మలా ఉన్నది.

"యస్ ... కమాన్ ... వాగోసార్!"

నరాల్లో పరుగెడుతున్న రక్తం ఉత్తేజితుడిని చేస్తున్నది. సాయం సమయంలో ప్రకాశంబ్యారేజ్ మీద నిల్చొని తుళ్ళుతుళ్ళుపడే కృష్ణవేణిని చూస్తుంటే ఎంత ఆనందంగా ఉంటుందో బాల్కనీలో నిల్చొని వున్న కృష్ణవేణిని చూస్తుంటే అంత ఆనందగా వున్నది.

"హాయ్!" పైనుంచే చేయి ఊపింది.

"హాయ్!" నేనూ పైకిచూస్తు నవ్వుతూ చేయి వూపాను.

ఆకాశం స్వచ్ఛంగా, నీలంగా, అందంగా కనబడుతోంది.

రెండు మెట్లకు ఓ అడుగువేస్తూ కృష్ణవేణికి ఎంతత్వరగా దగ్గరవుదామా అన్నట్లుగా పైకి పరుగెత్తాను.

తలుపుతీసి ఎదురుగ్గా నిలబడి, "నీరాక చాలా సంతోషాన్ని కలిగిస్తోంది!" అన్నది చేయిజాస్తూ. "రొంబ థాంక్స్"

నాచేత్తో ఆమె చేతిని అదుముకుంటూ, చిన్నగా నొక్కి, "నాకూను!" అన్నాను ఎంతో ఆనందంగా.

నాగుండెలనిండా 'కృష్ణవేణి' అనే మత్తుగాలి నిండిపోయి నన్ను అందాల లోకాలలో త్రిప్పుతూ మైకంలో పడేస్తోంది.

"కూర్చో"

కూర్చున్నాను.

"పొద్దునవచ్చినవాడివి ఇప్పటిదాకా ఏంచేస్తున్నావ్ ... ఆఫీసు పని ప్రతిరోజూ వుండేదే!"

"అర్జంటు పనిమీద వచ్చాను... బొంబాయిలో కాలుపెట్టిన కొద్దిగంటల్లోనే వెంటనే తిరిగి రమ్మంటూ హైద్రాబాద్ నుంచి ఫోన్ వచ్చింది ... రాత్రికి వెళ్ళిపోతున్నాను!"

"ఐసీ!"

విల్లంబులా విరిచిన ఆమెను కాటిని తదేకంగా చూస్తూ, "నిజం కృష్ణవేణీ!" అన్నాను.

"మరల మళ్ళీ ఎప్పుడు రా !"

"ఏవో ... చెప్పలేను!'

"రాధ కనబడిందా? ... నేనైతే దాన్ని చూచి కొన్ని నెలలయింది!"

- ఇప్పుడు అక్కడనుంచే వస్తున్నాను అంటే కృష్ణవేణి మనస్సు కష్టపెట్టుకుంటుందేమోననన్నట్లుగా - ఒక్క క్షణం ఆలోచించి - అబద్ధం ఆడటంతో రాజీపడలేక - "నువ్వు ఇచ్చిన టైంకు ఎక్కడ రాలేకపోతానే అని భయపడుతూ రెండు నిముషాల్లో 'రాధ'కు 'హల్లో' చెప్పేసి పరుగెత్తుకుంటూ ఇలా వచ్చేశాను!" అన్నాను.

"ఐసీ!" చిరునవ్వుతో రంగరించింది ... బుగ్గలు సొట్టలు పడ్డాయి ... నాగుండెల్లో తీయని బాణాలను గురిపెడుతూ.

"అమ్మా నాన్నా లేరా?"

"ఇక్కడే అయ్యప్పస్వామి గుడికి వెళ్ళారు ... ఏవో పూజలు జరుగుతున్నాయట ... హైద్రాబాద్ విశేషాలు సొల్లుంగో సార్!" నవ్వుతూ అంటూ గోడగడియారం వంక చూపుసారించింది. అది నేను గమనించక పోలేదు.

"నాకు హైద్రాబాద్‌లో ప్రత్యేకమయిన విశేషాలు ఏమీ లేవు!" అన్నాను నవ్వి. "ఎక్కడికైనా వెళ్ళే ప్రోగ్రాం వున్నదా?"

"మరి ఎక్కడున్నయ్యేం?" అన్నది నావంకే సూటిగా చూస్తూ. "నిన్ను తరిమేస్తూ ఎక్కడికి వెళ్ళనులే!"

"బొంబాయిలోనే!" అన్నాను అటూయిటూ చూస్తూ. "పోనీయ్ ఎవ్వరైనా వచ్చేదున్నదా?"

"అదేవిటి బొంబాయి మీద అంతమనస్సు!" కవ్విస్తున్నట్లుగా ఫక్కున నవ్వింది. "ఎవ్వరొచ్చినా మనకభ్యంతరం ఏమిటి?"


ఇక దాగుడుమూతలతో కాలక్షేపం మనస్సుకు మంచిది గాదనిపించింది. ఆమెతో గడిపే ఈ ఒకటి రెండు గంటలు ఎంతో సరదాగా గడిపేసేయాలి .... మనస్సు విప్పి మాట్లాడుకోవాలి .... వీలుంటే జుహూకు వెళ్ళాలి!

"నాకు కృష్ణవేణి ఎక్కడుంటే అక్కడే విశేషాలు ... అవన్నీ గూడా తీయని మాటల్లో వింటుంటే నాకు ఎంత హాయిగా వుంటుందో నాకే తెలుసు!"

"ఐసీ!" ఒక్క క్షణం ఆగి నిలబడుతూ, "ఉప్పూకారం వేసిన పల్లీ పప్పులున్నాయి ... తింటూ మాట్లాడుకుందాం ... అవునూ మీచెల్లెలుకు సంబంధాలు కుదిరిందా ...? అన్నది.

నాచెల్లెలు పెళ్ళి నాపెళ్ళికి అడ్డంకి అని కృష్ణవేణికి తెలుసు!

నేను పెద్దగా నవ్వేసి, "దేనికి తొందరపనికిరాదు ... చూడాలి మంచి సంబంధం దొరకాలి గదా!" అన్నాను. "అయినా అంతా



కృష్ణవేణిలంత అదృష్టవంతు ుంటారా? పల్లీలు నకు యిప్పుడు వద్దు!" మాటలకు పొంతన కుండా పోతున్నవి.

"అయితే నీపెళ్ళిప్ప కు ... ఇలా రోజులు లెక్కేసుకుంటూ కూర్చోవటమేనా?" అన్నది వె ర్రగా నవ్వి.

"నీకేమైనా ఇబ్బంది వున్నదా?" ఆమె మనస్సు చదవాలి అన్నట్టుగా చొరవగా అన్నాను

"లేదా? ... నాకిష్టు అష్టకష్టాలు పడుతుంటే చూస్తూ వూరుకోగలనా?" అన్నది - మరోసారి గడియారం వంక చూస్తూ. "పోనీయ్ అయిస్క్రీంతిందామ ?" అన్నది లేస్తూ.

"ఊహు ... ఈవిషయం ఇప్పుడే తేలాలి!" అన్నాను ఆమె చేయిపట్టుకులాగి కూర్చోబెడ తూ.

సున్నితంగా నాచేతిని మెచేతి మీదనుండి తీసివేస్తూ, "వుండు బాబూ .. ముందు ఐస్క్రీం తినేయ్!" అన్నది. "తరువాతతీరిగ్గా విషయాలన్నీ తేల్చేయవచ్చు ఎవరుకాదంటారు!"

సరిగ్గా అప్పుడే కాలింగ్ బెల్ మ్రోగింది.

చెంగున ఉత్సాహం తలుపుదగ్గరకు లేడిపిల్లలా దూకి తలుపుతీసింది కృష్ణవేణి.

"మీరా?" ఎందుకో వా న్ను చూస్తూంటే ఆమె ఉత్సాహమంతా నీరుకారిపోయి నట్లనిపించింది

ఆమె ఎవరి కోసరం దురు చూస్తోంది?

నేను నీరసంగా ఆవె వైపే చూస్తూవుండిపోయాను. ఆమె హావాలు, నాభావాలు ఒకే బాటన నడుస్తున్నాయనే భావన ఇన్నాళ్ళుజట్టీ నాకున్నది. తరచు ఆమెనుండి వచ్చే ఉత్తరాలు ఆ భావనకు నీరు పోసినయి... కాని ఈక్షణాన ఆమె ప్రవర్తన, ఆమె మాటలు నాకెందుకో భయాని కలిగిస్తున్నాయి. నాకు వళ్ళంతా చెమటలు పట్టేస్తున్నాయి.

"ఇంకా వెళ్ళలేదేం ప్రశాంత్ రాలేదా?" అది కృష్ణవేణి తండ్రి కంఠం.

"హైద్రాబాద్‌నుండి శంకరమూర్తి వచ్చాడు నాన్నా!"

"అరెరె .... చెప్పనేలే ు .... ఏడీ ఎక్కడ?" అంటూ ఆయన నేను కూర్చున్నముందుగదిల కి వచ్చాడు. "అదేమిటయ్యా! .... నువ్వు వస్తున్నావని చెబితే నేను ఇంట్లోనే వుండేవాడిని గదా .... ఏవేయ్ రుక్మిణీ ఎవరొచ్చారో చూడు. ుసలాడినయింతరువాత కాలు ఇంట్లో ఒక్క నిముషం నిలకడగా వు డనీయలేక పోతున్నానయ్యా!" వచ్చి నాఎదురుగ్గా కూర్చున్నారు.

వెనగ్గా కృష్ణవేణి తల్లి వ్వుకుంటూ వచ్చింది : "ఏం నాయినా కులాసానా ?"

నేనులేచి ఇద్దరికి నమస్కరిస్తూ, "పొద్దునే వచ్చానండీ ... మళ్ళా రాత్రికే వెళ్ళిపోతున్నాను ... రాగానే కృష్ణవేణికి ఫోన్ చేశానుగూడా!" అన్నాను. రాక వాళ్ళకు తెలియక పోవటానికి కృష్ణవేణే కారణం అన్నట్లుగా!

'చెప్పనేలేదే మాకది!'

నామనస్సు చివుక్కుమ న్నమాట మాత్రం వాస్తవం. అయినా 'అలాగా' అన్నట్లుగా నవ్వేసి ఊరుకున్నాను.

"అమ్మా నాన్నా అంతా కులాసానా?"

"అవా"



పొడుగరి

జ్యోతిష్కుడు.. "అమ్మాయ్, నీ పెళ్ళి ఒక పొడవైన యువకుడితో జరుగుతుంది."

అమ్మాయి.. "మురళి, గణేష్, ప్రకాష్ వీళ్ళంతా పొడవే. వీరిలో ఎవరితో పెళ్ళి జరుగుతుందో ఖచ్చితంగా చెప్పాలి."

'బివి'

కృష్ణవేణి ఐస్క్రీం తెచ్చి నాముందుటీపాయ్ మీద పడు "ఇవ్వాళ నువ్వొస్తున్నావని కాబోలు ఫస్ట్‌క్లాస్‌గా కుదిరింది!" అన్నది ముందుకుపడ్డ జడను వెనక్కు విసురుగా వేసుకుంటూ.

"థాంక్యూ! అంటే రుచిగూడా చూశావన్నమాట!"

"ప్రశాంత్ రాలేదా అమ్మా! షాపింగ్ వున్నది వెళ్ళాలి అన్నావు గదా!"

"లేదు నాన్నా! ఆమహానుభావుడికి ఇంకా తీరిక చిక్కినట్లు లేదు!" మూతిని అదోలా తిప్పేసి అన్నది.

"అదేమిటి ప్రోగ్రాం ఏదీ లేదన్నావు గదా!" ఆమెనే విచిత్రంగా చేస్తూ అన్నాను.

"షాపింగ్ గూడా ఓ ప్రోగ్రామే ... అయినా ప్రశాంత్ వచ్చేటంత వరకూ అదీ లేనట్లే గదా!"

"ప్రశాంత్ ఎవరు?" గుండెల్లో గునపంలా తొలుస్తున్న ఆపేరును కొంచెం నిష్ఠూరంగా ఉచ్చరిస్తూ అన్నాను.

"నావుడ్‌బి!" చటుక్కున వెనక్కు తిరిగి కందిపోయిన బుగ్గలను రెండూ చేతులనడుమ దాచుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

నానెత్తిన ఎవరో బాదినట్లే అయింది. నానోట్లోవున్న ఐస్క్రీం కాలి గొంతును భగ్గుమనిపించింది.

"ఎంత చదువుకున్నా ఆడపిల్లలు ఆడపిల్లలేనయ్యా ... సిగ్గు పడటం వాళ్ళకు సహజం!" ఆయన మాటలు నాకెందుకో చాలా అసహజంగా వున్నట్లనిపించింది.

"హి హి హి" అన్నాను - నానుండి వెలువడిన ఆవిచిత్ర ధ్వని - నవ్వో ఏడుపోగూడా నాకు అర్థం కాలేదు!

నా నవనాడులు కృంగిపోయినయి. లోబిపి వచ్చినట్లు శరీరమంతా నీరసించి పోయింది. కృష్ణవేణితో నాజీవితాన్ని మెలివేసి ఊహించుకుంటూ, అందమైన కలలు కంటున్న నాకు ఈక్షణంలో విన్నవార్త నన్ను కృంగదీసింది అనుకోవడంలో ఎలాంటి వింతాలేదు

జుహూ బీచి .... పచ్చగా బంగారపు పొడి వెదజల్లినట్లు వున్న ఇసుక .... దూరంగా ఓపక్కకు వరిగి గౌతలా వున్న కొబ్బరిచెట్లు .... మరోవైపు ఆకాశానికి నిచ్చెనలు వేసినట్లుగా వున్న మేడలు ఆయిసుకలో కృష్ణవేణికి అతి దగ్గరగాకూర్చొని చెవులో చెబుతున్నట్లుగా 'మనపెళ్ళి అతి త్వరలోనేనేయ్' అనే నాగుండెల్లో కదలాడుతున్న ఊహలమాటలు - అన్నీ కదిలిపోతున్న, కరిగిపోతున్న కలలే అయినయి.

మొఖమాటానికి అయిస్క్రీం కప్పును చేతిలో పెట్టుకొని - కాలే అగ్నిగోళాన్ని పట్టుకొని ఆవేదిని భరించలేక సతమతమవుతున్నట్లు - చేతులు కదిలిస్తున్నాను.

నిరాశా, నిస్పృహలు కాశీ పోతున్న క్షణాల నడుమ నన్ను కృంగదీస్తున్నయి.

వీలయినంత త్వరగా వెళ్ళి పోవాలి ఇక్కడ నుంచి. ప్రశాంత్ వస్తే అతడిని చూస్తుంటే నాగుండె మరింత బలహీనమవ్వవచ్చు .... ఫట్‌మని పేలిపోవచ్చు!

విషాన్ని స్పూన్‌తో తీసుకొని కొద్దికొద్దిగా తింటున్నట్లుగా ఐస్‌క్రీం తింటున్నాను.

కృష్ణవేణి వచ్చింది.

"మళ్ళీ ఎప్పుడు రాక?" అన్నది ఎదురుగ్గా కూర్చుంటూ. "వచ్చే నెలలోనే రావాల్సి వ ందేమో!" అన్నది ఆనందాన్ని బిగపట్టుకుంటూ సన్నని పెదాల వె నుక.

"దేనికి?" నిర్లిప్తంగా అన్నా ను.

"దేనికో పదిహేను రోజుల తర్వాత తెలుస్తుందిలే నీకు!" నేల చూపులతో అన్నది.

—నాకు అర్థమయింది దే కో!

ఇంకెక్కువసేపు అక్కడ క ర్చొబుద్ధి కాలేదు.

అప్పటికే ముసలాయన అననే అన్నాడు: ప్రశాంత్ ఏక్షణానైనా రావచ్చు .... చూచి వెళ్ళువుగాని వుండు!"

"నేనింకాబైకులా వెళ్ళి పెట్టె తీసుకొని వి.టి. కి వెళ్ళాలి .... ఈసారి వచ్చినప్పుడు చూస్తాన గదా!" అంటూ లేచి నమస్కరించి — ఇంకెప్పుడూ అలాంటి అవసర ము, అవకాశమూ నాకు రాకుండా వుండాలి — అనుకుంటూ బయటక వచ్చేశాను.

మెట్లన్నీ దిగి తలెత్తితే కృష్ణవేణి బాల్కనీలో నిలబడి నవ్వుతూ కనబడింది.

ఆమెకళ్ళు వెళ్తున్న నను చూస్తున్నట్టనిపించలేదు ... ఆ చూపులు నాకు వీడ్కోలు ఇస్తున్నట్టు అనిపించలేదు ... ఆమె ధ్యాసంతా ఇంకారాని ప్రశాంత్ మీదే వున్నట్టుగా అనిపించింది నాకు!

*                    *

ఎంతో ఆశతో బొంబాయి వచ్చిన నేను సర్వం పోగొట్టుకున్న వాడిలా తిరిగి వెళ్ళిపోతున్నాను హైదరాబాద్.

గార్డు విజిల్ నాగుండెల్ని కసపరా కోసేస్తోంది. యింజన్ మ్రోత నాశరీరాన్ని రంపంలా ముక్కలు ముక్కలు చేసేస్తోంది.

బండినాలాగానే నీరసంగా కదిలింది.

హఠాత్తుగా తలెత్తి కిటికీలోనుంచి బయటకు చూస్తున్న నాకు — గేటులోనుంచి రొప్పుకుంటూ పరుగెత్తుకోస్తున్న రాధ కనబడింది.

ఉలిక్కిపడ్డాను.

నేను ఎంత చీకటిలో ట్టుకుంటున్నాను. ఆక్షణాననే మొట్టమొదటిసారిగా నాకు అర్థమ యింది.

'నువ్వు ప్రేమించే వాళ్ళల కాదు నీజీవితాన్ని వెతుకో వల్సింది — నిన్ను ప్రేమించే వాళ్ళలోనే దొ కుతుంది నీకు కావాల్సిన వెలుగు'. ఎక్కడో చదివిన వాక్యాలు నన్ను కదులుతున్న రైలుపెట్టె దగ్గరకు — ఎదురొస్తున్న మనుష్యులను ఢీ ట్టుకుంటూ —పరుగెత్తించి యి ...

ఆమెకు కనబడేలా ముందుకు వంగి ఆమె కనబడేటంత వరకూ చేయి వూపుతూనే వున్నాను!

